అడల్ట్స్ ఓన్లీ!

# అనుభూతి పరిమళం

బంగాళాఖాతంలో అల్పపీడనం వాతావరణంలో కల్లోలం సృష్టించటానికి సిద్ధంగా వుంది. ఆ నగరానికి సూర్యోదయమై రెండు రోజులైంది.

గాలి చలిని మోసుకొస్తూ నులివెచ్చని కోరికల్ని రగిలిస్తోంది.

కుండపోతగా కురుస్తూన్న వర్షం వల్ల వీధులు నిర్మానుష్యంగా ఉన్నాయి.

ఏలూరురోడ్‌లో వేగంగా పరుగెడుతున్న కారు ఓ మేడ ముందు పార్కింగ్‌లో ఆగింది. కారు దిగి రెండో అంతస్తులో ఉన్న ఆఫీస్ ఛేంబర్‌లో అడుగుపెట్టాడతను.

సీట్‌లో సెటిలై, కాలింగ్ బజర్‌నొక్కి, ఫైల్స్ చూడసాగాడతను. రెండు నిమిషాల తరువాత...ఛేంబర్‌డోర్ పుష్ చెయ్యబోతూ ఆగిందామె.

''యస్.మనోజ్. యం.కాం.

బ్రాంచ్ మేనేజర్''

నేమ్‌ప్లేట్‌ని తడిసిన పైట చెంగుతో తుడిచి, బంగారురంగులో మెరుస్తున్న అక్షరాల్ని మునివేళ్లతో స్పృశించింది.

ముప్పైయేళ్ల వయసుకే బ్రాంచి మేనేజరైన అతన్ని అందరూ 'యస్ ఫర్ సక్సెస్' అంటారు! ఆమె మాత్రం 'యస్ ఫర్ సెక్సీ' అనుకుంటూ లోనికి ప్రవేశించింది.

''గుడ్‌మాణింగ్ సర్!''

తలెత్తాడతను.

ఎదురుగా..స్వర్గం నుండి దిగి వచ్చిన దేవకన్యలా...తనపై అమృతపు జల్లులు కురిపించటానికి వచ్చిన మోహినిలా..చిర్నవ్వుతూ..సెక్రెటరీ కం స్టెనో వాహిని!

ఆటోలో వస్తోంటే ఆమె తనువుని వానజల్లు తడిమింది కాబోలు! తడిసీ తడవని చీరలోంచీ పాతికేళ్ల అందాలు వాడిగా వేడిగా అతని గుండెల్లోకి ప్రవహించాయి.

కర్తవ్యం మానిన కనురెప్పల్ని మందలించి ''వెల్‌కం'' అన్నాడు మనోజ్.

ఆశ్చర్యపోవటం యిప్పుడామె వంతైంది! తను అక్కడ ఉద్యోగంలో చేరి తొమ్మిది నెలలైనా...కనీసం ఒక్కసారైనా తనవంక పరిశీలనగా చూడని అతను..విష్ చేస్తే సింపుల్‌గా చిర్నవ్వు బదులిచ్చే అతను..'వెల్‌కం' అనటమా?!

థ్రిల్ నుంచి ఇంకా తేరుకోలేదామె.

''ఈరోజు ఎంగేజిమెంట్స్...'' అతని స్వరంలో రోజూ వినిపించే గాంభీర్యం తడబడింది.

తాను ఆ విషయం గమనించనట్లే డైరీ తెరిచి చదవసాగిందామె.

మనోజ్ వినటం లేదు..ఆమెను ఆపాదమస్తకం పరిశీలిస్తున్నాడు...

మిలమిలలాడుతున్న నల్లని పొడవైన శిరోజాలు..నీరెండలో నీటిపై ఎగురుతున్న చేపల్లా మెరుస్తున్న కళ్లు..పెదవి కదిపితే చాలు కుడి చెంపపై ఏర్పడుతున్న డింపుల్..కేవలం మాట్లాడటమే కాదు, మరెన్నో పనులు నాకు తెలుసంటున్న పెదవులు..ఒంటిపేట ముత్యాలదండని తప్ప మరేదీ మోయలేనంటున్న నున్నటి మెడ..

తెల్లటి స్లీవ్‌లెస్ లోనెక్ జాకెట్‌లోంచీ కవ్వింతగా తొంగి చూస్తున్న వింధ్య సాత్పురాలు..బ్లౌజుక్రింద జానెడు పైగా కనిపిస్తున్న పలుచటి ఉదరభాగం...నాభికో అంగుళం దిగువ ముచ్చటగా పేర్చిన కుచ్చిళ్లు...

డైరీ మూసి తలెత్తిందామె.

అప్పటికతని చూపులు కుచ్చిళ్లలో చిక్కుపడిపోయి, కితకితలు పెడుతున్నాయి. కంపించింది వాహిని తమకంతో! చిరుకోపంగా–

''సర్!'' అంది కొంచెం బిగ్గరగానే.

ఉలికిపడ్డాడు మనోజ్.

గిల్టీనెస్‌ని 'బాసిజం'లో దాచేస్తూ 'అన్నీ కాన్సిల్ చెయ్యండి'' అన్నాడు. అతనిలో ఎంత దాచాలన్నా దాగని ఉద్విగ్నత ఆమె గమనించింది.

ముందుకు వంగి మోచేతులు టేబుల్‌పై ఆనించి,



డా. శాంతిశ్రీ

''సర్! ఆర్ యూ ఓకే?'' అంది 'అదోలా' చూస్తూ.

ఆ భంగిమలో మరింత నిండుగా ముందుకు దూకుతూ ఆహ్వానిస్తున్న ఆ వక్షోజాల మధ్య ముఖం దాచేసుకోవాలన్న చిలిపికోరిక బలంగా రగిలిందతనిలో!

అంత చలిలోనూ చిరుచెమటలు నుదుటిపై తేలుతూ అతని తడి కోరికని చెప్పక చెబుతున్నాయి.

ఫైల్స్ చూపించేటప్పుడు...పొరపాటున వేళ్లు తగిలితేనే చురచుర చూసే అతను..ఇప్పుడతనే తన వేడి చూపులతో కాల్చేస్తున్నాడు.

కోపంతో మూతి బిగించింది వాహిని!

కొనదేరిన ఆమె అందమైన ముక్కు కోపంలో మరిన్ని అందాల్ని పులుముకొంది.

''నోస్ పాయింటెడ్‌గా ఉన్న వాళ్లకి నియంత మనస్తత్వం వుంటుందట!'' నవ్వాడు చిలిపిగా.

ఆమె సీరియస్‌గా వెనుదిరిగి, డోర్‌వైపు నడిచింది.


'ఫీలయిందేమో' అనుకుంటూ ''వాహినీ! ఐయామ్ సారీ! ప్లీజ్! వెళ్లద్దు!'' అన్నాడు మనోజ్ కుర్చీలోంచి లేచి.

ఆమె డోర్ లాక్ చేసింది.

''నియంత నన్నారుగా! అధికారం చెలాయించుకుందామనీ!'' అంటూ ఒక్క ఉదుటున అతన్ని తన కౌగిలిలో బంధించి కుర్చీలోకి ఒరిగింది. మెడచుట్టూ చేతులు మెలేసి, అతని పై పెదవిని తానందుకుంటూ, తన క్రింది పెదవిని అతనికందించింది. క్రమశిక్షణ గల సైనికుల్లా నిలబడిన ఆమె వక్షోజాలు పైట కమాండర్ పక్కకి తప్పుకోవటంతో రెచ్చిపోయి అతని ఛాతీపై గిలిగింతలు పెడుతున్నాయి.

ఎవరు ఎవరిమీద అధికారం చెలాయిస్తున్నారో తెలీని స్థితిలో యిద్దరూ తేలిపోతున్నారు. క్షణానికో భంగిమ మారుతోంది. కొద్దిసేపటిక్రితం అతని చూపులు గిలిగింతలు పెట్టిన ప్రదేశాలన్నిటినీ..ముందుగా అతని వ్రేలికొనలూ, ఆపై వెచ్చని పెదవులూ తాకి, తడిమి వచ్చాయి.

పురుష స్పర్శకోసం తపిస్తున్నట్లు ఆమె తన్మయత్వం నఖక్షతాలతో చెబుతోంది. అతనికంటే ఎక్కువ చొరవ చూపుతూ నిజంగానే నియంతలా చెలరేగిపోతోంది. మన్మధుడి శరాఘాతం తగిలి రెచ్చిపోతున్న మనోజ్‌ని వానజల్లు, చలిగాలీ మరింత ప్రోత్సహిస్తున్నాయి.




వరదనీరు సముద్రం వైపే ఉరకలేస్తుంది!

మనోజ్ చేతులు చీరకుచ్చిళ్లపై తచ్చాడుతున్నాయి.

వాహిని అతని చర్యని సున్నితంగా వారిస్తూ..స్థానభ్రంశమైన పైట బహిర్గతం చేసిన ఎదకనుమలో అతని ముఖాన్ని అదుముకుంది. అతని నాసికాగ్రం, మీసాలూ చక్కిలిగిలి పెడుతుంటే..అతను నిశ్వసిస్తున్న వేడిగాలికి ఆనందపారవశ్యంతో కరిగి మరిగి ఆవిరౌతోంది వాహిని.

దాదాపు...అదేస్థితిలో ఉన్న అతని పెదవులకు ఆమె మాంగల్యం గుచ్చుకుంది.

రెండు పెనుమేఘాల ఘర్షణలో ప్రకృతి గర్జించింది.

ఇద్దరూ విడిపోయారు!

''ఆకాశంబుననుండి...శంభుని శిరంబందుండి శీతాద్రి, శుశ్లోకంబైన హిమాద్రి నుండి..భువి భూలోకంబునుండి..యస్తోకాంబోధి పయోధి నుండి..పవనాంధోలోకమున్ జేరె గంగాకూలంకష...'' ఎప్పుడో పదోక్లాసులో చదివిన ఎర్రన పద్యం గుర్తొచ్చింది మనోజ్‌కి.

అవును..

'పెక్కు భంగులు వివేక భ్రష్ట సంపాతముల్'

మనసులో కలిగిన 'గిల్టీఫీలింగ్'ని వాహిని కంటబడకుండా దాచటానికి కొద్దిసేపటి క్రితం సహాయపడిన 'బాసిజం'..అతని ఆత్మసాక్షి ముందు తలవంచింది.

''ఐయామ్ ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ'' సిన్సియర్‌గా అన్నాడు. ''వెధవ తుఫాను!'' రెచ్చగొట్టిన ప్రకృతిని నిందిస్తూ!

''ఎక్కడసర్? మనసులోనా? బయటా?'' తన పెదవులపై ఆరిన అతని అధరామృతాన్ని నాలుకతో తడిమి, క్రీగంట చూస్తూ అందామె.

అప్పటికే మనోజ్ మౌనంగా కుర్చీలో వెనక్కివాలి, కళ్లు మూసుకున్నాడు.

''అతని ఆవేశాన్ని వారించి...ఆనందపుటంచులు తాకనివ్వనందుకు కోపం వచ్చిందేమో!?'' అనుకుంటూ, చెదిరిన చీరనీ, కురుల్నీ సర్దుకుని, వెళ్లి తన సీట్లో కూలబడింది..వాహిని..నీరసంగా.

ఔనుమరి! ప్రవాహాన్ని ఆపాలంటే ఎంతో శక్తికావాలి!

★★★

మనోజ్, రమ్య..'మేడ్‌ఫర్ ఈచ్ అదర్' లాంటి ముచ్చటైన జంట. వాళ్ల పెళ్లి జరిగి ఆరేళ్లయింది. దాంపత్య సహజీవన చిహ్నంగా ఒక పాప..నవ్వుల నదిలో పువ్వుల పడవలా హాయిగా సాగిపోతోంది సంసారం.

కాలేజీ ఏజ్‌లో ఒకానొక క్లాస్‌మేట్ పట్ల పెంచుకున్న 'మూగప్రేమ' తప్ప...అతను శృంగార భావనతో తాకిన ఒకే ఒక స్త్రీ..రమ్య. అదీ..పెళ్లయింతర్వాత..శోభనం రాత్రి! అతని హృదయ సామ్రాజ్యంలో మరో స్త్రీ ఎన్నడూ ప్రవేశించలేకపోయింది. అతని అంకిత భావానికీనాడు వర్షంలో కలిసి వాహిని రగిలించిన వాంఛ అగ్ని పరీక్షలా పరిణమించింది.

అగ్ని రగులుకుంది!

అయినాసరే..విగ్రహంలాంటి స్థిరమైనదనుకుంటున్న తన నిగ్రహం...ఓ చిన్న అవకాశం రెచ్చగొడితే సడలిపోయేటంత బలహీనమైనదా?

## A జోక్స్

### సంతానం

''సంతానం కలగటానికి ఆ స్వాముల వారిచ్చిన మందు బాగా పంజేసింది గురూ!'' సంతోషంగా అన్నాడు సంపత్‌కుమార్.

''అలాగా! చాలా సంతోషం. అయితే మీ ఆవిడకిప్పుడు ఎన్నో నెల?'' అడిగాడు అనంత్.

''మా ఆవిడక్కాదు, మా పనిమనిషికి-మూడోనెల'' గర్వంగా చెప్పాడు సంపత్.

★★★

### ఇదే బావుంది

శోభనం గదిలో...

భార్యని అడిగాడు అభాగ్యరావ్- ''ఎలా వుంది డాలింగ్ ఈ అనుభవం?''

''నాకెందుకో గానీ తొలి శోభనంకన్నా ఇదే బావుందండీ'' చెప్పిందా సినీ నటి అయిన భార్య.

★★★

### విషయం

''రేయింబవళ్లూ కృషి చేస్తే ఏదైనా సాధ్యమే'' సుబ్బారావు చెప్పాడు మదన్‌తో.

''అదే ఉద్దేశంతో నేను రేయింబవళ్లూ కృషి చేస్తుంటే, ఇరుగు పొరుగు వాళ్లు చెవులు కొరుక్కుంటున్నారు గురూ!'' వాపోయాడు మదన్.

''ఏ విషయంలో?''

''మా అమ్మా నాన్నలకో మనవణ్ణి అందించే విషయంలో''

-మైక్(సికిందరాబాద్)


తనలో ఇంత హిపోక్రసీ దాగివుందా?

ఈ విషయం తెలిస్తే..ఒక వేళ రమ్య క్షమించి రాజీపడినా...రాజీపడి క్షమించగ లిగినా..అసలు తనను తానే క్షమించుకో లేని సంఘర్షణతో సతమతమవుతున్నాడు మనోజ్.

ఓ అరగంట తరువాత ఇంటికి ఫోన్ చేశాడు.

''హలో! రమ్మూ! ఐ లవ్ యూ! ఐ లవ్ యూ వెరీమచ్!''

''మన పెళ్లయ్యాక లక్షసార్లన్నారీ మాట!'' దగ్గరుంటే అతని ఒడిలో వాలిపో వాలన్నంత గోముగా అంది రమ్య.




''రియల్లీ..ఐ లవ్ యూ సోమచ్'' సెల్ఫ్‌హిప్నోసిస్ ప్రాక్టీస్ చేస్తున్నట్లున్నాయతని మంద్రమైన మాటలు!

''పిచ్చిమనూ! ఏమైంది నీకు? ప్రేమ పలవరింతా? చలిగాలి పులకరింతా? వెంటనే ఇంటికొచ్చెయ్‌రాదూ?'' చిలిపిగా రెచ్చగొట్టింది రమ్య.

''అదేమిటో....శృంగార సాగర మథనం తరువాత రాత్రికి నువ్వే చెబుదువుగాని! ప్చ్!'' ముద్దిచ్చి ఫోన్ పెట్టేశాడు.

''అవును! ఆ సాగరమథనంలో హాలాహలం పుట్టింది! కానీ, ఈ సాగర మథనంలో హాలాహలం ఎప్పటికీ పుట్టకూడదు!'' అని నిర్ణయించుకున్నాడు. ఇప్పుడతని మనసెంతో తేలిక పడినట్లుంది.

★★★

''సర్! రేపు పోస్ట్ చేయవలసిన లెటర్స్...టైపు చేశాను. చూసి సైన్ చేసి ఉంచితే..రేపు కొరియర్‌లో పంపుతాను'' ఫైల్ టేబుల్ మీద ఉంచి నిల్చుంది వాహిని.

రెండు నిమిషాలు గడిచింది.

ఆమె అలాగే నిల్చుని వుంది.

''వాట్ వాహినీ? ఎనీ ప్రాబ్లం?'' అడిగాడు మనోజ్.

''సర్! కొంచెం తలనొప్పిగా ఉంది, నేను..''

''ఓ.కే! ఇంటికెళ్లి రెస్ట్ తీసుకోండి!''

వాహిని వెళ్లిపోయింది.

ఫైలు తెరిచాడు మనోజ్. లెటర్ చదివి సైన్ చేసి, తరువాత లెటర్ అందుకున్నాడు. గులాబిరంగు కాగితం...తెలుగులో ముత్యాల్లాంటి అక్షరాలు ముద్దులొలుకుతున్నాయి.

చదవసాగాడతను.

ప్రియమైన నా 'మనూ'సర్‌కి,

సర్! ఇది ప్రేమలేఖ కాదు..నా అంతరంగానికి దర్పణం. ఓపెన్ మైండ్‌తో చదవండి!

నేనొక మధ్యతరగతి అమ్మాయిని. చాలా మంది నా తరగతి ఆడపిల్లల్లాగానే..పెళ్లికి ముందు నేను కూడా ఎన్నెన్నో రంగుల తియ్యటి కలలు కన్నాను. నవలా నాయకుడు నాకు భర్త అవుతాడనీ, అతనికి అయిదారు కార్లుంటాయనీ, ఓపెన్ టాప్ కారులో భర్తతో ఉద్యానవనాల్లో విహరిస్తాననీ...భావి జీవిత గమనాన్ని ఊహించుకున్నాను. ఇంతగా గాలిలో తేలిపోయిన నేను..నాన్న గుండెలమీద ఓ మండుతున్న కుంపటిలా తయారైనానన్న వాస్తవాన్ని జీర్ణించుకునేసరికి నా రెక్కలు తెగిపోయాయి. నింగినుండి నేలకు కల నుండీ ఇలకూ జారిపోయాను.

నవలా నాయకుడే నా మొగుడవుతాడన్న భ్రమనించీ...నా మొగుడే నవలా నాయకుడన్న రాజీ భావనకి పరిణామం చెందాను.

పెళ్లయిన మూడు నెలలకి తెలిసింది...నా భర్తకి నేను రెండో భార్యనని! తాను ప్రేమించిన అమ్మాయిని తన కోసమూ, నన్నేమో తల్లిదండ్రుల కోసమూ పెళ్లాడిన విశాలహృదయమున్న ఆదర్శవాది నా భర్త అని! ప్రేమసాఫల్యం కోసం తల్లిదండ్రుల్ని ఒప్పించలేని అతని అసమర్థత..నాకై నేను కుదించుకున్న నా స్వప్న సౌధాన్ని దారుణంగా కూల్చేసింది.

మామధ్య మానసికంగా మొదలైన దూరం భౌతిక వాస్తవికతగా స్థిరపడింది. నేనే అతన్నించి దూరంగా పారిపోయాను. 'హీరో' కోసం చదివిన డిగ్రీతో అస్తిత్వం కోసం నాలుగైదు చోట్ల ఉద్యోగాలు చేశాను. వ్యక్తిత్వం నిలుపుకునే ప్రయత్నంలో నూతన ఉద్యోగాన్వేషణ నిత్యకృత్యంగా మారింది. చివరకు మీ దగ్గర స్టెనోగా చేరాను..ఈ తొమ్మిది నెలల్లో తొంభై వసంతాల జీవన పరిమళాన్ని..నా ఊహల్లో..మీతో అనుభవించాను. నాపట్ల మీ గౌరవం, ఆదరణ..మీపై ఆరాధనని నాలో నా ప్రమేయం, అదుపులేకుండా పెంచాయి.

ఒక్కసారైనా మిమ్మల్ని కౌగిలించుకోవాలనీ, మాటిమాటికీ నుదుటిపై జారే మీ జుట్టుతో ఆడుకోవాలనీ, మీ పెదవులపై నాలుకతో ప్రేమసందేశం లిఖించాలనీ, మీ ఎదపై తలపెట్టుకుని సేదతీరుతూ..ఆ నిశ్చింత యిచ్చే నిబ్బరం అనుభవించాలనీ..ఎన్నెన్నో..కోరికలు!

కానీ..ఒకటోక్లాసు టీచర్ చేతిలో బెత్తంలా..మీ గాంభీర్యం, మన మధ్య ఉన్న స్థాయీ భేదం, ఆర్థిక తారతమ్యం..అన్నిటినీ మించి మీపై నాకున్న గౌరవం నన్ను భయపెట్టి..గుర్రాల్లా పరిగెత్తే నా కోరికలను నిలువరించేవి!

ఈరోజు నా అదృష్టం పండి..వరుణుడూ, వాయుదేవుడూ ఏకమై నన్ను కరుణించారు. మీ చూపులవేడి...కొద్దిక్షణాల పాటు కనుమరుగైన మీ హుందాతనం నా చిలిపికోరికలన్నిటినీ తీర్చేసుకునే మహాభాగ్యం కలిగించాయి! నేనెంత అదృష్టవంతురాల్ని! చాలు! ఈ జన్మకీ అనుభూతి పరిమళం చాలు!

ఒక్కసారైనా మిమ్మల్ని కౌగిలించుకోవాలనీ, మాటిమాటికీ నుదుటిపై జారే మీ జుట్టుతో ఆడుకోవాలనీ, మీ పెదవులపై నాలుకతో ప్రేమసందేశం లిఖించాలనీ, మీ ఎదపై తలపెట్టుకుని సేదతీరుతూ..ఆ నిశ్చింత యిచ్చే నిబ్బరం అనుభవించాలనీ..ఎన్నెన్నో..కోరికలు!

నన్ను క్షమించండి. ఆ మధురానుభూతిని కోరిన మిమ్మల్ని వారించినందుకు క్షమించండి! క్షణాల్లో గతంలోకి జారిపోయే తనువుల కలయికపై నాకు ఆశ, ఆసక్తి, నమ్మకం..ఏదీ లేదు.

అంతేకాదు...నా భర్తనుండి నేను కోరుకున్న నా మనిషన్న 'స్వంతం' మీ నుండి మీ శ్రీమతి కూడా కోరుకుంటారు. అది సహజం..న్యాయం..సంప్రదాయం కూడా!

అందుకే..'లావా'లా పెల్లుబుకుతున్న మీ ఆవేశాన్ని నా సర్వశక్తులూ కూడగట్టుకుని అదుపు చేశాను.

జీవితంలో ఓడిపోయిన నేను..మిమ్మల్ని చూస్తూ..మీ సన్నిధిలో సేదదీరాను. ఎందుకు బ్రతకాలన్న ప్రశ్నకు మీ రూపంలో నాకో అందమైన జవాబు లభించింది. శారీరకంగా మిమ్మల్ని ఎన్నడూ కోరను. మీ జీవనయాత్రలో ఎప్పటికీ అల్పపీడనాలు సృష్టించను.

శరీరాల ప్రేమకి ఆయువు అల్పం. మనసుల ప్రేమ అమరం, అనంతం. నన్ను మీ ఆరాధనలో తరించనివ్వండి! మిమ్మల్ని ఇలా ప్రేమించే నా హక్కుని ఏ సంప్రదాయమూ కాదనదని నా నమ్మకం.

ప్రేమతో,

మీ వాహిని.''

చదవటం పూర్తయింది.

వివిధ ప్రాంతాల గుండా ప్రవహిస్తూ..నిరంతరం స్వచ్ఛంగా నిర్మలంగా, పవిత్రంగా సాగిపోతూనే వుంటుంది వాహిని..నది!

బాహ్య సౌందర్యాన్ని మించిన అంతఃసౌందర్యంతో..వాంఛకి అతీతమైన ఆరాధనతో..తన సంస్కారానికి పరిపూర్ణత సంతరించుకున్న వాహిని ఉన్నతమైన వ్యక్తిత్వం గల మగువ.

సుదీర్ఘమైన ఆలోచనలతో మనోజ్ హృదయం బరువెక్కింది.

★